RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ - సంపుటి :11 - సంచిక : 234- పేజీలు : 8 - వెల : రూ : 3 - శనివారం 20 , జనవరి 2024

## ఎస్సీ వర్గీకరణపై కేంద్రం

# ముందడుగు

### ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీ ఏర్పాటు



డిల్లీ – వాస్తవ తెలంగాణ : ఎస్సీ వర్గీకరణపై కేంద్రం ముందడుగు వేసింది. ఈ మేరకు ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబా ఈ కమిటీకి నేతృత్వం వహించనున్నారు. కేంద్ర హోం శాఖ, న్యాయ శాఖ, గిరిజన, సామాజిక న్యాయ శాఖల కార్యదర్శులను ఈ కమిటీకి సభ్యులుగా నియమించినట్లు ప్రభుత్వ వర్గాలు శుక్రవారం వెల్లడించాయి. ఇక జనవరి 23వ తేదీన ఈ కమిటీ తొలిసారి సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. కాగా, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ఎస్సీ ఉపకులాల విశ్వరూప మహాసభలో ప్రధాని మోదీ పాల్గొన్న విషయం తెలిసిందే. ఆ సమయంలో ఎస్సీ వర్గీకరణపై కమిటీ ఏర్పాటు చేస్తామని ప్రధాని హామీ ఇచ్చారు. అలాగే ఎస్సీ వర్గీకరణపై ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటుకు గతంలో సుప్రీంకోర్టు అంగీకారం తెలిపింది. ఈ నేపథ్యంలోనే దీనిపై కమిటీని ఏర్పాటు చేస్తూ.. మోదీ సర్కార్ కమిటీని ఏర్పాటు చేసింది.

# దళితులంటే

## చంద్రబాబుకు నచ్చదు

### ఏపీ సీఎం జగన్



అమరావతి – వాస్తవ తెలంగాణ : దళితులు, పేదలంటే చంద్రబాబుకు ప్రేమ లేదని ఏపీ సీఎం జగన్ ఆరోపించారు. విజయవాడలో 125 అడుగులతో నిర్మించిన అంబేద్కర్ విగ్రహాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో జగన్ మాట్లాడారు. అట్టడుగు వర్గాల ప్రజల సంక్షేమానికి అంబేద్కర్ అహర్నిశలు పాటుపడ్డారని తెలిపారు. ఏపీలో అంటరాని తనం రూపం మార్చుకుందని అన్నారు. పేదలను దూరంగా ఉంచడమే అంటరాని తనం కాదని, వారి సంక్షేమ, అభివృద్ధిని అడ్డుకోవడం, పథకాల అమలులో వివక్ష చూపడం అంటరాని తనమేనని పేర్కొన్నారు. ఏపీలో పేదలకు ఇళ్లు ఇస్తుంటే చంద్రబాబు అడ్డుకోవడం కూడా అంటరానితనమే విమర్శించారు. పేద కులాలు ఎప్పటికీ సేవకులుగానే ఉండాలట. పేదలు ఆత్మగౌరవంతో బతకవద్దని, పేదవారు ఇంగ్లిష్ మీడియం చదువద్దని చంద్రబాబు కోరుకుంటున్నారని దుయ్యబట్టారు. అంబేద్కర్ భావజాలం అంటే పెత్తందార్లకు నచ్చదని పరోక్షంగా చంద్రబాబును ఉద్దేశించి వ్యాఖ్యనించారు. వైసీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని పేర్కొన్నారు. రాజ్యసభకు 8 మందిని పంపితే వారిలో ఎస్సీ, ఎస్టీ, బీసీలు అధికమని తెలిపారు. తమ ప్రభుత్వ హయాంలో ఎక్కడా లంచాలు లేవు, ఎక్కడా వివక్ష లేదని స్పష్టం చేశారు. చంద్రబాబు హయాంలో దళితులకు ఒక్క సెంట్ భూమి ఇవ్వలేదని ఆరోపించారు.

# కాంగ్రెస్

## ఆరు గ్యారెంటీల పై

## మండిపడ్డ కేటీఆర్



హైదరాబాద్ – వాస్తవ తెలంగాణ :హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చింది ఆరు గ్యారెంటీల పై అని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మెదక్ పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.'గవర్నర్ ప్రసంగంలో తెలంగాణ గుళ్ళ అయ్యిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విఫలం అయ్యిందని అబద్ధాలు మాట్లాడించారు. అందుకే స్వేద పత్రం విడుదల చేశాం. తెలంగాణ సమగ్ర అభివృద్ధిని పొందుపరిచాం. గణాంకాలు, ఆధారాలతో సహా వివరించాం. అధికారంలోకి వచ్చాక డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తా.. రూ. 2 లక్షల రుణం తెచ్చుకోండి అని పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ మాట్లాడారు. తుమ్మల నాగేశ్వర్ రావు రుణాలు వసూలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. లేకుంటే కేసులు పెట్టండి అని అంటున్నాడు. పత్రికల్లో కూడా వచ్చింది. ప్రియాంక గాంధీ నిరుద్యోగ భృతి ఇస్తామని చెబితే, భట్టి విక్రమార్క భృతి ఇస్తామని చెప్పలేదని హరీష్ రావు అడిగిన ప్రశ్నకు అసెంబ్లీ సాక్షిగా అబద్ధం చెప్పారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తెస్తామని హామీ ఇచ్చారు కానీ అది సాధ్యం కాదని మొన్న స్పష్టమైంది' అని కేటీఆర్ పేర్కొన్నారు.

## రాహుల్

# న్యాయ్ యాత్ర



అస్సాం –వాస్తవ తెలంగాణ : కాంగ్రెస్ అగ్రనేత, వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీచేపడుతున్న 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'పై అస్సాం లో కేసు నమోదైంది. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘించి యాత్ర రూట్స్ లో మార్పులు చేయడంతో పోలీసులు.. యాత్ర నిర్వాహకుడు కేబీ బైజు పై కేసు నమోదు చేశారు.ప్రస్తుతం రాహుల్ యాత్ర అస్సాంలోని జోర్హాట్ పట్టణంలో కొనసాగుతోంది. అయితే తాము ముందుగా నిర్దేశించిన మార్గంలో కాకుండా వేరే మార్గంలోకి యాత్రను మళ్లించినట్లు అస్సాం పోలీసులు తెలిపారు. చార్ట్‌లో చూపించని మార్గాన్ని ఎంచుకున్నారని పేర్కొన్నారు. రూట్‌ను అకస్మాత్తుగా మార్చడం అంతరాయాలకు దారితీసినట్లు తెలిపారు. యాత్ర నిర్వాహకులు, సహ నిర్వాహకులు ట్రాఫిక్ బారికేడ్‌లను బద్దలు కొట్టేలా అక్కడి సమూహాన్ని ప్రేరేపించారని ఆరోపించారు. ఈ క్రమంలో అక్కడ డ్యూటీలో ఉన్న పోలీసు అధికారిపై కూడా దాడి చేసినట్లు తెలిపారు.కాగా, 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'పై కేసు నమోదు చేయడాన్ని కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. యాత్రకు అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని, అందుకే ఎఫ్ఐఆర్ నమోదు చేశారని కాంగ్రెస్‌కు చెందిన అస్సాం ప్రతిపక్ష నేత దేబబ్రత సైకియా (%ణవఝఎత్ఞ్ఝ ఝఅఎఝ%) మండిపడ్డారు. ట్రాఫిక్ మళ్లింపు దగ్గర పోలీసులెవరూ లేరని చెప్పారు. యాత్ర కోసం తమకు కేటాయించిన మార్గం చాలా ఇరుకుగా ఉందని, జనాలు పెద్ద సంఖ్యలో హాజరవ్వడంతో కొన్ని మీటర్ల పాటు పక్కనున్న దారి గుండా ప్రయాణించాల్సి వచ్చిందని వివరించారు. రాహుల్ న్యాయ్ యాత్ర విజయవంతమవుతోందన్న భయంతోనే.. సీఎం హిమంత శర్మ తమ యాత్రకు ఆటంకం కలిగించాలనుకుంటున్నారని ఆరోపించారు.

## ఢిల్లీలో అత్యధిక గరిష్ఠానికి..


## శీతాకాల విద్యుత్ డిమాండ్



డిల్లి –వాస్తవ తెలంగాణ : శీతాకాలం నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీలో అత్యంత చల్లని వాతావరణం నెలకొన్నది. ఈ నేపథ్యంలో విద్యుత్ డిమాండ్ అత్యధిక గరిష్ఠానికి చేరింది. రోజువారీ విద్యుత్ వినియోగం 5,798 మెగా వాట్లకు (ఎంవీ) పెరిగింది.

## హై లైట్స్

### ప్రాణప్రతిష్ఠకు ముందే భక్తుల ముందుకు బాలరాముడి దివ్యరూపం..



ఇంటర్ డెస్క్ : ప్రాణప్రతిష్ఠకు ముందే బాలరాముడి దివ్యరూపం భక్తులకు దర్శనమిస్తోంది. బాలరాముడి చేతిలో బంగారు వర్ణంలో ఉన్న విల్లు, బాణం ఉంది. బాలరాముడి విగ్రహం తయారీ తర్వాత కార్యశాలలో దించిన ఫోటో బయటకు వచ్చింది. ఆ ఫోటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఆ ఫోటోపై స్పందించింది. అదే బాలరాముడి దివ్యరూపం అని తెలిపింది. శుక్రవారం ఉదయం కళ్లకు గంతలతో ఉన్న బాలరాముడి విగ్రహం ఫోటో బయటకు వచ్చిన సంగతి తెలిసిందే. నల్లటి (కృష్ణశిల) పద్మపీఠంపై బాలరాముడు దర్శనిమచ్చాడు. ఈ రామ్ లల్లా విగ్రహాన్ని కర్ణాటకకు చెందిన అరుణ్ యోగిరాజ్ అనే శిల్పి రూపొందించిన విషయం తెలిసిందే.

## తెలంగాణ బడ్జెట్‌పై తీవ్ర కసరత్తు..



వాస్తవ తెలంగాణ – హైదరాబాద్, జనవరి 19: తెలంగాణలో బడ్జెట్ బెల్ మోగింది. శాఖల వారీగా సమీక్షలు మొదలయ్యాయి. ఆదాయం, వ్యయం, నిధుల సమీకరణ, కేటాయింపులపై ఆర్థిక శాఖ కసరత్తు చేస్తోంది. శాఖల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. మార్పు నినాదంతో అధికార పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్.. పరిపాలనలో తన మార్క్ చాటుకుంటుంది. ఆరు గ్యారెంటీలు సహా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలే లక్ష్యంగా రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయాలను తీసుకుంటోంది. ప్రజాదర్బర్ ఫిర్యాదులపై కేబినెట్ సబ్ కమిటీ, ధరణి పోర్టల్‌పై కోదండరెడ్డి కమిటీని ఏర్పాటు చేశారు. అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా అన్ని వనరులపై దృష్టి సారించింది. ఈ క్రమంలో 2024-25 వార్షిక బడ్జెట్‌పై ఫోకస్ పెట్టారు డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క.బడ్జెట్ ప్రతిపాదనల తయారీపై ఉన్నతాధికారులతో చర్చించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి రెవిన్యూ, హౌజింగ్, ఐ అండ్ పిఆర్ శాఖల ఉన్నతాధికారులతో రివ్యూ నిర్వహించారు. రానున్న ఆర్థిక సంవత్సరంలో ఆయా శాఖలో అమలు చేసే కార్యక్రమాలు, పథకాలు, నిర్వహణ వ్యయంపై ఆరా తీశారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, శ్రీనివాసరాజు, ఐ అండ్ పిఆర్ స్పెషల్ కమిషనర్ అశోక్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శాఖల వారీగా ఆదాయ, వ్యయాలపై సమీక్ష నిర్వహించారు భట్టి విక్రమార్క. ఇవాళ సీతక్క. దామోదర రాజనర్సింహా, 20న కోమటి రెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్‌బాబు, 22న ఉత్తమ్ కుమార్ రెడ్డి, 23న పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావులతో వారి వారి శాఖలకు సంబంధించి బడ్జెట్ ప్రతిపాదనలపై సమీక్షలుంటాయి.ఇక ఇక సీఎం రేవంత్ రెడ్డి ఆధీనంలో వున్న శాఖలపై 24, 25, 27 తేదీల్లో రివ్యూ వుంటుంది. రోజుకు నాలుగు శాఖల చొప్పున రివ్యూలు వుంటాయి. ఆరుగ్యారెంటీలు ఎన్నికల మేనిఫెస్టోకు అనుగుణంగా ప్రతీ శాఖ నుంచి అందిన ప్రతిపాదనలను ఆర్థిక శాఖ పరిశీలిస్తోంది. విధివిధానాలు, నిధుల కేటాయింపు, నిధుల సమీకరణపై ప్రధానంగా దృష్టి సారించారు. ఇలా అన్ని శాఖల ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహించి ఫిబ్రవరిలో బడ్జెట్

RNI NO:TELTEL/2022/81794

వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER

అందరు బాగుండాలి
అందులో మనం ఉండాలి



# ఘనంగా శ్రీ బాల సీతారామ విగ్రహాల ప్రతిష్టాపన

## -పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





ఉప్పల్, జనవరి 19 ( వాస్తవ తెలంగాణ ):రామ జన్మభూమి అయోధ్యలో సీతారామ దేవాలయ నిర్మాణంలో భాగంగా సోమవారం శ్రీ లక్ష్మి హయగ్రీవ స్వామి దేవాలయంలో శ్రీ బాల సీతారామ విగ్రహాల ప్రతిష్టాపన ఘనంగా జరిగింది. శ్రీరామచంద్రస్వామి, శ్రీ లక్ష్మణ స్వామి, శ్రీఆంజనేయ స్వాములను వెండితో తయారు చేసిన యజ్ఞోపవీతములను అయోధ్యలో రామ మందిరానికి శ్రీలక్ష్మీ హయగ్రీవ స్వామి దేవాలయ తరఫున బహుకరించనున్నారు. సల్ల వీరారెడ్డి సల్ల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు, బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పూజారి కన్నయ్య పంతులు, రాఘవేంద్ర పంతులు, సతీష్, నవీన్, రాహుల్,పంతులు, ఉప్పల్ భక్తులు ప్రతి ఒక్కరూ వాటిని దర్శించి శ్రీ సీతా రామచంద్ర స్వాములను వెండితో తయారుచేసిన యజ్ఞోపవితములను అందజేయడం జరిగింది. వాటిని అయోధ్యలో రామ మందిరానికి శ్రీ లక్ష్మి హయగ్రీవ స్వామి దేవాలయం తరఫున బహుకరించనున్నారు. ఈ కార్యక్రమంలో పోగుల దయాకర్ రెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఆకుల మహేందర్, పాపిరెడ్డి, పంగ మహేందర్ రెడ్డి, పల్లె రాజ్ కుమార్, మంద చంద్రశేఖర్, నిరంజన్ చారి తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధంకండి -

## రామంతాపూర్ డివిజన్ నాయకులతో పరమేశ్వర్ రెడ్డి




రామంతపూర్, జనవరి 19 ( వాస్తవ తెలంగాణ ):మల్కాజ్ గిరి పార్లమెంట్ గడ్డపై మరోసారి కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మల్కాజ్ గిరి గడ్డ కాంగ్రెస్ అడ్డా అన్నారు. రానున్న పార్లమె%శీ%ట్ ఎన్నికల్లో మల్కాజ్ గిరి పార్లమెంట్? నియోజకవర్గ గడ్డ మీద కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రియతమ నేత, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని పార్లమెంటుకు పంపించిన గడ్డ ఇదేనన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ అంటేనే కాంగ్రెస్ పార్టీకి అడ్డా అన్నారు. రామంతాపూర్ ఎస్ .వి .ఎం ఫంక్షన్ హాల్ లో పరమేశ్వర్ రెడ్డి నేతృత్వంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది.రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఇందుకు అవసరమైన చర్యలను తీసుకోవాలన్నారు. ఇదే కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గానికి రూ.10 కోట్ల నిధులను కేటాయించినట్టు గుర్తు చేశారు. ఈ నిధులతో చేపట్టబోయే పనులకు సమస్యలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రతినిధి మహమ్మద్ తోఫిక్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తవిడ బోయినగిరిబాబు , ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ , రామంతపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సందీప్ , మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కోటేష్ , మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సంధ్యారాణి, బీసీ సెల్ అధ్యక్షులు సతీష్ గౌడ్ , ఎస్సీ సెల్ అధ్యక్షులు ముత్యాల బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొగిలి లింగం , పూస సత్తయ్య , అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు ముత్యాల జంగయ్య , భాస్కర్ , మొహమ్మద్ షాఫీక్, మహమ్మద్ జిల్లు, మహమ్మద్ రజాక్, మహమ్మద్ అజీస్ ఖాన్, మహమ్మద్ నయీమ్, మహమ్మద్ శమ్ము శగా శ్రీధర్ సైదులు యాదవ్ పెంటయ్య ఉదయ్, భాష, పాక బిక్షపతి , జంగయ్య, విజయ్, రాము, షకీల్, గణేష్, సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ ప్రధాన రహదారి పైన బాల రాముని కటౌట్ కు గుమ్మడికాయ కొట్టి పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్



రామంతపూర్, జనవరి 19 ( వాస్తవ తెలంగాణ ): అయోధ్యలో భవ్య రామ మందిరం నిర్మించి 22 వ తేదీన బాల రాముని విగ్రహ ప్రతిష్టిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఆనాడు కర సేవకులుగా పాల్గొన్నటువంటి రామంతపూర్ బిజెపి సీనియర్ నాయకులు, కర సేవకులు బుర్ర రాజేశ్వర్ , తాళ్ల బాలకృష్ణ గౌడ్ లు రామంతపూర్ ప్రధాన రహదారి పబ్లిక్ స్కూల్ దగ్గర బాల రాముని యొక్క భారీ కట్ అవుట్ ఏర్పాటు చేశారు. కటౌట్ కు ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ విచ్చేసి బాల రాముని కటౌట్ కు గుమ్మడికాయ కొట్టి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ ముత్తినేని జగదీష్,రేవు నరసింహ కురుమ, వేముల కొండ సోమశేఖర్ గౌడ్,వేముల వెంకట్ రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శిలు సంకూరి కుమారస్వామి, వులు గొండ నారాయణదాసు, ఎల్లా చారి,పో రెడ్డి మహేశ్వర్ రెడ్డి, వేముల తిరుపతయ్య,వెంపటి శ్రీనివాస్, శీలం సోమశేఖర్ గౌడ్,పలుగుల అంజయ్య పటేల్, వేముల వెంకన్న గౌడ్, భాస్కర్ చారి, జి మధు,వెంపటి రామరాజు, అనిల్, నేరేడు రమేష్, బొడ్డుపల్లి ఆనంద్, గుండె బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో గాయపడ్డ చిన్నారిని పరామర్శించిన

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




హబ్సిగూడ, జనవరి 19 ( వాస్తవ తెలంగాణ ):హబ్సిగూడ డివిజన్ రామ్ రెడ్డి నగర్ లో నివసించే సంతోష్ , సంధ్య కూతురు కృతి ఇంటిముందు ఆడుకుంటూ ఉండగా కుక్క దాడి చేసి చిన్నారి మోహం ,చెవి దగ్గర పలు చోట్ల కాటు వేసీ తీవ్రంగా గాయపరిచాయి.ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మలక్ పేట యశోద హాస్పిటల్ కి వెళ్లి ఆ చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, హబ్సి గూడ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బివి చారి , ప్రధాన కార్యదర్శి సోమి రెడ్డి, కాలేరు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 2 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ తో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన




మౌలాలి, జనవరి 19 ( వాస్తవ తెలంగాణ ):మీర్ పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో సుమారు 2 కోట్ల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తీ స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. అంతే కాకుండా పేద వాళ్లకు విద్యా, వైద్యం లాంటి ప్రధాన సమస్యలు ఉన్న నా వంతు సహకారం తప్పకుండా అందిస్తామని అన్నారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే , డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు వెళ్తామని అన్నారు. ఆయా కాలనీల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే , కార్పొరేటర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తిరుమలనగర్, హెచ్ బీ కాలనీ ఫేజ్-1 గ్రౌండ్ దగ్గర, మంగాపురం వేంకటేశ్వర స్వామి వారి ఆలయం తదితర ప్రాంతాల్లో సీసీ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ స్రవంతి, వర్క్ ఇనస్పెక్టర్ చారి, వాటర్ వర్క్స్ వేణుగోపాల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంక్షేమ సంఘ నాయకులు, ఆయా కాలనీల నాయకులు, నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, మల్లేష్ గౌడ్, ప్రతాపరెడ్డి, అశోక్ రెడ్డి మరియు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో గాయపడిన చిన్నారిని పరామర్శించిన

## కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ , వైద్యాధికారులు



హబ్సిగూడ, జనవరి 19 ( వాస్తవ తెలంగాణ ): హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ రామ్ రెడ్డి నగర్ లో వీధి కుక్క దాడిలో గాయపడిన మూడున్నర సంవత్సరాల చిన్నారిని జిహెచ్ఎంసి వైద్య అధికారులతో కలిసి శుక్రవారం యశోద హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు. ఈ సంఘటనను కార్పొరేటర్ తీవ్రంగా ఖండించి జిహెచ్ఎంసి ఉన్నత అధికారులకు తెలియజేసి ఆ వీధి కుక్కలని పట్టించారు. మలకపెట్ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న చిన్నారిని జిహెచ్ఎంసి ఏ ఎం ఓ హెచ్ డైరెక్టర్ డాక్టర్ జవియా నాయక్, డాక్టర్ రంజిత్ డిప్యూటీ డైరెక్టర్ వెటర్నరీ డాక్టర్ల తో కలిసి కార్పొరేటర్ పరామర్శించిన ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు. యశోద హాస్పిటల్ వైద్య సిబ్బందికి మెరువైన చికిత్స చిన్నారికి అందేచాలని కార్పొరేటర్ అధికారులు కోరారు.

# నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం



ఉప్పల్ జనవరి 19 ( వాస్తవ తెలంగాణ ):శాఖపరమైన మరమ్మత్తులు చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా ఉప్పల్ ఉప్పల్ , హబ్సిగూడ ఫీడర్ల పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు వెల్లడించారు. ఉప్పల్ కళ్యాణపురి 11 కెవి ఫీడర్ పరిధిలో ఈనెల 20 వ తేదీ శనివారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ ఎం నిఖిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫీడర్ పరిధిలోని అమీనా కాంప్లెక్స్, జాహిద్ నగర్, అంబేద్కర్ నగర్, ఇందిరానగర్, బ్యాంక్ కాలనీ, ఈస్ట్ కళ్యాణపురి, రాఘవేంద్ర కాలనీ , బాలాజీ ఎంక్లేవ్, నార్త్ కళ్యాణపురి, విసత్ ఎంక్లేవ్, అజ్మత్ నగర్, సీతారామ కాలనీ తదితర ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమ సిబ్బందితో సహకరించాలని కోరారు. 11 కెవి చిల్కానగర్ ఫీడర్ పరిధిలో శనివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి 4 గంటల వరకు గణేష్ నగర్, శివ నీడ్స్ కాలనీ శ్రీనివాస హైట్స్ అపూర్వ హైట్స్ తదితర ప్రాంతాల్లో ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.హబ్సిగూడ సెక్షన్ పరిధిలోని 33/11కె.వి సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శాఖా పరమైన మరమ్మతులు చెట్ల కొమ్మలు తొలగింపు కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏ ఈ ఎన్ రామ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్ఎంటి నగర్ స్ట్రీట్ నెంబర్ 1 నుండి 12 వరకు, సరస్వతీ నగర్, బాపూజీ నగర్, హైకోర్టు కాలనీ, సైంటిస్ట్ కాలనీ, నాగేంద్ర కాలనీ, జహీర్ నగర్, సాయి ఎంక్లేవ్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఆ సమయంలో ఉండదని వెల్లడించారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమ సిబ్బందితో సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## గ్రామ అభివృద్ధి పై వార్డు మెంబర్లు శిక్షణ



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఉదయగిరి మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక పై 17 పంచాయతీల వార్డు నెంబర్లకు ఈవోపీఆర్డి ఎన్ మల్లికార్జున శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై 20 24 20 25 సంవత్సరానికి గాను తయారు చేసిన తీర్మానాలకు అనుగుణంగా పనులు చేయ పట్టాలని సూచించారు ప్రతి ఒక్క వార్డు నెంబరు పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కోరారు

## వాస్తవ తెలంగాణ దినత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన: సిఐ శ్రీధర్.



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : వాస్తవ తెలంగాణ దినపత్రిక క్యాలెండర్ ను తూప్రాన్ సిఐ కార్యాలయంలో వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ 2024 నూతన క్యాలెండర్ ను సి ఐ. శ్రీధర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. తూప్రాన్ మండల న్యూస్ ప్రతినిధి నవీన్ సిఐ శ్రీధర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో రైటర్ మల్లేష్ పోలీస్ సిబ్బంది పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణను విజయవంతం చేశారు.

## రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించిన మేధావి డాక్టర్ బి.ఆ ర్ అంబెడ్కర్.





గూడూరు, వాస్తవ తెలంగాణ : సమ సమాజ స్ధాపన కోసం రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించిన మేధావి డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడలో ఏర్పాటు చేసి ఆయన గొప్ప తనాన్ని సీఎం జగన్మోహన్ రెడ్డి చాటి చెప్పారని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, స్వచ్చ ఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ కొనియాడారు.విజయ వాడలో సీఎం చేతుల మీదుగా ప్రారంభించనున్న అతి పెద్ద అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గూడూరు నుండి వెళుతున్న వాహనాలను వారు జెండా ఊపి ప్రారంభించారులి.విజయ వాడలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 206 అడుగుల విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గూడూరు నుండి అధిక సంఖ్యలో ప్రజలు తరలి వెళ్ళారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమం జరగనుండడంతో నియోజక వర్గం నుండినాయకులు,కార్యకర్తలు,ప్రజలు విరివిగా బయలు దేరారు. ఈక్రమంలో భాగంగా గూడూరు పట్టణంలోని పాత బస్టాండు ప్రాంతంలో ఏర్పాటై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, స్వచ్చ ఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ,వైకాపా సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి,నాయకులు కోడూరు మీరా రెడ్డి,చేవూరి విజయ మోహన్ రెడ్డి,బోమిడి శ్రీనివాసులు తదితరులు పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు.అనంతరం బాణా సంచా పేల్చి బస్సులను మురళి, దేవసేనమ్మ జెండా ఊపి ప్రారంభించారుఈ సందర్భంగా ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ మాట్లాడుతూ..సమాజంలో అసమానతలు రూపు మాపేందుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా అనేక హక్కులు కల్పించారన్నారు.అలాంటి మహాను భావుడి విగ్రహాన్ని సీఎం చేతుల మీదుగా ప్రారంభించడం సంతోషంగా ఉందని వివరించారుస్వచ్ఛ ఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ...విజయ వాడ నడిబొడ్డున 206 అడుగుల ఎత్తైన డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం సంతోషంగా ఉ ందన్నారు.అంబేద్కర్ ఆశయ సాధనకు సీఎం క్రుషి చేస్తున్నారని కొనియాడారు.అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుతో ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆమె వివరించారుఇంకా మరికొందరు నాయకులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గురవయ్య, పార్టీ నాయకులు నాశిన నాగులు,కోదండ రామయ్య,గోపాల్ యాదవ్,సురేష్ రెడ్డి, సతీష్ రెడ్డి, నారాయణరెడ్డి ,పూర్ణ సునీల్ రెడ్డి, గోపి యాదవ్ ముని, సాయి,అన్నం మురళి,తాళ్ళూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## గీతం లోగో ఆవిష్కరణలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

### - ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు












లోగో ఆవిష్కరణలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు - ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్లో ప్రతియేటా నిర్వహించే మూడు రోజుల సాంకేతిక, సాంస్కృతిక, యాజమాన్య (టెక్నో, కల్చరల్, మేనేజ్మెంట్ ఫెస్ట్) పండుగ ఈ ఏడాది ఫిబ్రవరి 8 నుంచి 10వ తేదీ వరకు అలరించనున్నది. ఈ విషయాన్ని ఫెస్ట్ కన్వీనర్ డాక్టర్ సి.త్రినాథరావు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఈ ఫెస్ట్ ప్రచారంలో భాగంగా, నవీకరించిన లోగోను ఇటీవల ఆవిష్కరించినట్టు ఆయన తెలిపారు.ప్రమాణ లోగో ఆవిష్కరణ సందర్భంగా గీతం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు (శాస్త్రీయ, జానపద, సామూహిక నృత్యాలను) ప్రదర్శించినట్టు ఆయన పేర్కొన్నారు. ట్రయాడ్ బ్యాండ్ ప్రదర్శన ఈ ఉత్సవానికే తలమానికంగా నిలిచి, ఆహూతులందరినీ అలరించిందన్నారు.లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో దాదాపు 1500 మంది గీతం విద్యార్థులు మురుకుగా పాల్గొని, ప్రమాణ-2024 ఉత్సవ నిర్వహణ కోసం తమ ఉర్సుకతను ప్రదర్శించినట్టు డాక్టర్ త్రినాథరావు తెలియజేశారు. ఈ మొత్తం కార్యక్రమాన్ని స్టూడెంట్ లెఫ్ట్ బృందం పర్యవేక్షించి, సమన్వయం చేసిందన్నారు.గీతం, హైదరాబాద్ సాంకేతిక, సాంస్కృతిక, మేనేజ్మెంట్ వేడుకల కోసం వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులను ఒకచోట చేర్చి, ఆకర్షణీయమైన, మరపురాని ప్రమాణ 2024ని ఘనంగా నిర్వహించడానికి సన్నద్ధం చేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## డా.బి ఆర్ అంబేద్కర్ స్మృతి వనం నకు వెళ్లిన ఎయిమ్ ప్రతినిధుల



చింతలపూడి వాస్తవ తెలంగాణ న్యూస్ :ప్రపంచ మేధావి,అందరి వాడు డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 126 అడుగుల విగ్రహం ఏర్పాటు చేయడం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనం అని ఎయిమ్ జిల్లా నాయకులుకాకర్ల.సత్యం అన్నారు.విజయవాడలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డా.బి ఆర్ అంబేద్కర్ విగ్రహం స్మృతి వనం ప్రారంభోత్సవానికి కాకర్ల. సత్యం అధ్వర్యంలో చింతలపూడి నుండి ఎయిమ్ ప్రతినిధులు బస్సుల ద్వారా బయలు దేరి వెళ్ళారు.బస్సులను ఎండివో మురళీ కృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎయిమ్ నాయకులు ఎన్.ఎస్ రాజేంద్ర , కంచర్ల. బుచ్చిబాబు,శానంపూడి కాంతారావు. రజినీ,జోష్షి,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్మృతివనం నిర్మాణం చారిత్రాత్మక ఘట్టం.



వైయస్సార్ చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ కంభం. విజయరాజు....

చింతలపూడి వాస్తవ తెలంగాణ న్యూస్ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్కు 125 అడుగుల విగ్రహం, స్మృతివనంను ఏపీ ప్రభుత్వం విజయవాడ నడిబొడ్డున స్వరాజ్ మైదానంలో 400 కోట్ల ఖర్చుతో ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేతుల మీదుగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుంది.ఈ కార్యక్రమానికి చింతలపూడి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కన్వీనర్ కంభం విజయరాజు చింతలపూడి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘన నివాళులర్పించి విజయవాడ లో జరిగే అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం కు వెళుతున్న బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ స్మృతి వనం నిర్మించటం రాష్ట్ర చరిత్రలోనే ఒక చారిత్రాత్మక ఘట్టమని , రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పట్ల జగన్ కి ఉన్నగౌరవం అంబేద్కర్ స్మృతి వనం నిర్మాణంతో మనకు స్పష్టమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో చింతలపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ జగ్గవరపు జానకి రెడ్డి , చింతలపూడి మండల అధ్యక్షుడు డాక్టర్ రాంబాబు, జడ్పిటిసి నీరజ,చింతలపూడి పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు కొప్పుల. నాగేశ్వరరావు, చింతలపూడి పట్టణ సచివాలయాల కన్వీనర్ నిమ్మగడ్డ. దుర్గారావు, వైయస్సార్ సిపి నాయకులు గద్దమడుగుల. రాజేష్ నాయుడు, గంధం. చంటి తదితరులు పాల్గొన్నారు.

## మానవాళి విముక్తి కోసం విప్లవప్రగతికి ధ్రువనక్షత్రం లెనిన్ -సీతారాం ఏచూరి



**ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి**

(జనవరి 21 లెనిన్ శత వర్ధంతి)

కేవలం 54 సంవత్సరాల తన జీవితకాలంలో లెనిన్ ప్రపంచకార్మిక విప్లవ ప్రగతిపైన చెరగని ముద్రను వేశా డు. మార్క్సిజం అనే సృజనాత్మక శాస్త్ర సారాన్ని సమగ్రంగా అవగాహన చేసుకుని, దాన్ని సమకాలీన సమాజ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్ది రష్యన్ విప్లవాన్ని విజయ పథంవైపు నడిపించాడు. అలా ప్రపంచంలో మొ ట్టమొదటి సోషలిస్టు దేశంగా సోవియట్ యూనియన్ ఆవిర్భవించింది. మార్క్సిజంపైన జరుగుతున్న అన్నిరకాల వక్రీకరణలకు వ్యతిరేకంగా పోరాడుతూ, విప్లవోద్యమాన్ని పట్టాలు తప్పకుండా కాపాడి మార్క్సిజాన్ని సుసంపన్నం చేశాడు. విప్లవోద్యమ గమనంలో సంభవించే రకరకాల మలుపుల్లో సరియైన ఎత్తుగడలను అనుసరించటంలో త నకుతానే సాటి అని అనిపించుకున్నాడు. ఆయన ఒక మార్క్సిస్టు సిద్ధాంతకర్త, వ్యూహకర్త, గొప్ప ఎత్తుగడల రూప కర్త (ట్యాక్టీషియన్). ప్రపంచవ్యాప్తంగాను, ప్రపంచంలోని ప్రతిదేశంలోను విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకుపోవ టానికి ఆయన రచనలను నిరంతరం అధ్యయనం చేయ టం అవసరం.మార్క్సిజం సారంపైన పట్టును సాధించటంమార్క్సిస్టు ప్రాపంచిక దృక్పథంపైన, దాని సృజన శీలత, శాస్త్రీయతలపైన సమగ్రమైన అవగా హన ఏర్పరచుకుని లెనిన్ ప్రపంచ విప్లవో ద్యమాన్ని నడిపించగలిగాడు. మార్క్సిజ మనే అపూర్వ భాండాగారానికి ఆయన చే సిన అసమాన సేవలు, పథనిర్దేశన గురిం చి లోతుగా అర్థం చేసుకోవటానికి విడివి డిగా అధ్యయనం చేయవలసి ఉ ంటుంది. "రాజ్యం-విప్లవం", "సోషల్ డెమోక్రసీకి చెందిన రెండు ఎత్తుగడలు", "ఏమి చె య్యాలి", "సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ వ్యవస్థ అత్యు న్నత దశ" వంటి లెనిన్ ప్రముఖ రచనలను చాలామంది అధ్యయనం చేశారు. నిజానికి ఇలా చేయటం చాలా ము ఖ్యం. వర్తమాన పరిస్థితులలో మానవాళి విముక్తి కోసం జ రిగే పోరాటాలను ముందుకు తీసుకుపోవటానికి ప్రతి విప్ల వకారుడు లెనిన్ రచనల సారాన్ని సమగ్రంగా అర్థం చేసు కోవలసి ఉంటుంది. అయితే ప్రపంచ కార్మికోద్యమం, రష్యన్ విప్లవపథంలో సంభవించిన వివిధ మలుపుల్లో లెనిన్ ఈ రచనలను ఎందుకు చేయవలసి వచ్చిందనే విషయంపైన అవగాహన ఏర్పరచుకోవటం కూడా అంతే ముఖ్యం.లెనిన్ మార్క్సిజాన్ని ఎంత గొప్పగా అంతర్లీనం చేసు కున్నాడో తెలియాలంటే ఆయన చేసిన రెండు సూత్రీ కరణలను ఒక చోటకు చేరిస్తే ఉపయోగ కరంగా ఉం టుంది.

## కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని జగన్ బొమ్మ చుట్టూ ప్రదక్షణలు



చింతలపూడి వాస్తవ తెలంగాణ న్యూస్ : చింతలపూడి మండల కేంద్రంలో అంగన్వాడీల సమ్మె 39వ రోజుకు చేరింది.అంగన్వాడి కార్యకర్తలు కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని సమ్మె శిబిరం నుండి ఫైర్ స్టేషన్ సెంటర్లో ఉన్న వైఎస్ జగన్ బొమ్మ చుట్టూ "ఎక్కడ ఉన్నావు జగనన్న " "నీవు ఏమి విన్నావు జగనన్న " "మాట తప్పావ జగనన్న " "మడమ తిప్పావా జగనన్న " అంటూ నినాదాలు చేస్తూ ప్రదక్షణలు చేశారు .సిఐటియు మండల అధ్యక్షులు నత్త. వెంకటేశ్వరరావు,అంగన్వాడీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎన్. సరోజిని టి.మాణిక్యం ఆధ్వర్యంలో కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు డి. సత్యనారాయణ సంఘీభావం తెలియజేశారు .

## మంత్రి చేతుల మీదుగా ఆర్బికేల

# డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ



నెల్లూరు జనవరి 19(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్)బీరైతు భరోసా కేంద్రాల జిల్లా అధ్యక్షులు జి బ్రహ్మేంద్ర మరియు వారి వీఏఏ విహెచ్ఏ వీఎస్ఏలతో కలిసి శుక్రవారం నెల్లూరులోని డైకస్ రోడ్డులోని వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రైతు భరోసా కేంద్రాల వారు మంత్రి చేతుల మీదుగా డైరీ మరియు ఆర్.బి.కెల క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగినది. ముందుగా రైతు భరోసా కేంద్రాల వారు వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సత్వరమే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి తెలిపారని జిల్లా ఆర్బీకేల అధ్యక్షులు బ్రహ్మేంద్ర తెలిపారు. ఈ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రాల జాయింట్ సెక్రెటరీ సాయి మహేష్ ట్రెజరర్ కళ్యాణి ఉమెన్స్ సెక్రటరీస్ హేమలత రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ సివిల్ జడ్జి వరలక్ష్మికి సత్కారం.



..

కావలి(వాస్తవ తెలంగాణ ప్రతినిధి)బీకావలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్ వరలక్ష్మి కావలి న్యాయస్థానం నుండి నరసాపురం కోర్టుకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా లోక్ అదాలత్ సభ్యులు ఎం. మాలకొండ రెడ్డి వారి ఛాంబర్ లో కలిసి ప్రశంసలతో సత్కరించారు. ఆయన మాట్లాడుతూ కావలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వరలక్ష్మిని కలసి పుష్పగుచ్ఛంతో వారి సేవలను ప్రశంసించినారు. ముఖ్యంగా కావలిలో న్యాయమూర్తిగా తక్కువ కాలంలో పనిచేసినప్పటికీ కక్షిదారులకు న్యాయ సేవలు అందించి ప్రశంసలందుకున్నారని తెలిపారు.

# బెజవాడకు బయలుదేరిన రూరల్ వైస్సార్సీపీ శ్రేణులు...



**ఎంపీ ఆదాల ఆదేశాలతో విజయవాడ సభకు భారీగా తరలిన రూరల్ వైసిపి నాయకులుఏర్పాట్లను పర్యవేక్షించిన కొండ్రెడ్డిబీ**

వాహనాలకు జండా ఊపి ప్రారంభించిన నగర మేయర్, విజయ డైరీ చైర్మన్. నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్)బీరాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో భారతదేశంలోనే అతిపెద్ద భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పంను విజయవాడ నడిబొడ్డున నిర్మించిన విషయం తెలిసిందే. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అంబేద్కర్ స్మృతి వనం పనులు పూర్తిచేసి శుక్రవారం జాతికి అంకితం చేయనున్న నేపథ్యంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదేశాలతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 26 మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్స్, 18 గ్రామ పంచాయతీల నుంచి కదనోత్సాహంతో వైఎస్ఆర్సీపీ శ్రేణులు భారీ సంఖ్యలో సామాజిక న్యాయ మహాశిల్పం ప్రారంభోత్సవానికి తరలి వెళ్లారు. విజయవాడ నగరం నడిబొడ్డున దేశానికి తలమానికంగా సామాజిక న్యాయ మహా శిల్పం, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, సమ సమాజ స్ఫూర్తి, రాజ్యాంగ రూపశిల్పి భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్లి 206 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణకు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిలి ఆదేశాలతో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పర్యవేక్షణలో నెల్లూరులోని శ్రీ వేణుగోపాల్ స్వామి కాలేజీ గ్రౌండ్ నుండి సామాజిక న్యాయ శిల్పం ప్రారంభోత్సవానికి నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైస్సార్సీపీ శ్రేణులు భారీగా వాహనాల్లో తరలివెళ్లారు. కదనోత్సాహంతో సామాజిక న్యాయ మహాశిల్పం ప్రారంభోత్సవానికి బయలుదేరిన నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి శ్రేణుల వాహనాలను నెల్లూరు నగరం మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిలు జెండా ఊపి ప్రారంభించిన అనంతరం ఎస్వీజీఎస్ కాలేజీ గ్రౌండ్ నుండి బెజవాడకు నెల్లూరు రూరల్ వైస్సార్సీపీ శ్రేణులతో వాహనాలు బయలుదేరాయి. సామాజిక సమతా సంకల్ప సభలో పాల్గొనేందుకు నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి విచ్చేసిన వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు, ఇన్చార్జీలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో శ్రీ వేణుగోపాల్ స్వామి కాలేజీ గ్రౌండ్ కిక్కిరిసిపోయింది. ఆ ప్రాంతం అంతా పండుగ వాతావరణం నెలకు ఉంది. జై జగన్, జిందాబాద్ ఆదాల నాయకత్వం, జై జై జగన్, జై ఆదాలన్న అనే నినాదాలతో ఎస్వీజీఎస్ కాలేజ్ గ్రౌండ్ మార్మోగింది.

# ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ తో గూడూరు ఆర్డీవో భేటీ...



నెల్లూరు(వాస్తవ తెలంగాణ ప్రతినిధి)బీ నెల్లూరు లోని ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి ఇంట్లో ఎమ్మెల్సీ ని గూడూరు ఆర్ డీ ఓ కిరణ్ కుమార్ శుక్రవారం కలిశారు. ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి ని కలిసి గూడూరు ఆర్డీ ఓ కిరణ్ కుమార్. పు ష్ప గుచ్ఛం అందజేసారు. తమ కలయికలో రాజకీయ పరిణామాలు ఏమీ లేవని, మర్యాదపూర్వకంగానే కలిసినట్లు గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ తెలిపారు. గూడూరు ఆర్ డీ ఓ కిరణ్ కుమార్ మాట్లాడు తూ, ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి ని నెల్లూరులోని ఎమ్మెల్సీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి,పలువురు రచయితలు రచించిన విలువైన పుస్తకాలను ఎమ్మెల్సీకి అందజేయడం జరిగింది అన్నారు. ఈ ఇద్దరి భేటీతో రాజకీయ మలుపులు ఏమైనా ఉండొచ్చేమో నని గూడూరు నియోజకవర్గం లోని ప్రజలు అనుకుంటున్నారు. ఇది నిజమో కాదో? తొందర్లోనే తెలుస్తుంది. మొత్తానికి వీళ్లిద్దరి కలయిక వల్ల, గూడూరు నియోజకవర్గం లో కొన్ని రాజకీయ మార్పులు రావొచ్చని నియోజకవర్గం లోని ప్రజల అభిప్రాయం.

# విజయవాడకు ఉదయగిరి బస్సులు



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : విజయవాడలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ఉదయగిరి నుండి పెద్ద సంఖ్యలో తరలి వెళ్లిన అభిమానులు బస్సు యాత్రను ఉదయగిరి నుండి జెండా ఊపిన ఎంపీడీవో డి ఈశ్వరమ్మ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల నుంచి వెళుతున్న బస్సులను పరిశీలించారు జగన్మోహన్ రెడ్డి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేయడం చాలా సంతోష కార్యక్రమం అన్నారు ఈ కార్యక్రమంలో ఉదయగిరి మండల కన్వీనర్ గార్లపెంట ఓబుల్ రెడ్డి వైయస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# రూ.1.75 కోట్లు డబ్బులను సీజ్



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఉదయగిరి మండల పరిధిలోని చౌటపల్లికి చెందిన వారినిఎలాంటి పేపర్లు లేకుండా తరలిస్తున్న డబ్బును పోలీసులు పట్టుకున్నారు. నెల్లూరు జిల్లా ఉదయగిరి మండలం చౌటపల్లికి చెందిన పందాల కృష్ణారెడ్డి రూ. 1.75 కోట్లను తీసుకుని కర్ణాటకకు కారులో బయలుదేరారు. అనంతపురం జిల్లా విడపనకల్లు సమీపంలో పోలీసులు తనిఖీ చేశారు. నగదును స్వాధీనం చేసుకున్నారు. తాను ఇంటి స్థలం కొనుగోలుకు డబ్బు తీసుకెళ్తున్నట్లు కృష్ణారెడ్డి చెప్పాడు. తగిన ఆధారాలు చూపకపోవడంతో నగదు సీజ్ చేశారు.

# నిలువెత్తు విగ్రహం చూడు.

నిస్సహాయ
జాతిని చూడు.
పోగుపడిన
సంపద చూడు.
పొట్ట గడవని
మనిషిని చూడు.
కోట్ల కొలది
భూములు చూడు.
కొంపలేని
బ్రతుకులు చూడు.
అంతులేని
ఆహారోత్పత్తులు చూడు.
మెతుకు లేని
బతుకులు చూడు.
కుల
అహంకారుని చూడు.
కాలుతున్నజి
కట్టెన చూడు.
మనువాదులజి
మర్మం చూడు.
మనుషుల మధ్య
వివక్షత చూడు.
రాజ్యాంగ
రక్షణ చూడు.
రాక్షస
పాలన చూడు.
అంబేద్కర్
నీ ఆశయం
నెరవేరనా?
నీ పోరాటం
ఫలించేనా?



# ఉదయగిరిలో కుల గణ నాసర్వే ప్రారంభం



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఉదయగిరి మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం ఉదయం నుంచి కుల గణన ప్రారంభమైంది వాలంటీర్లు గ్రామ సచివాలయ సిబ్బంది వారికి కేటాయించిన గృహాలను సందర్శిస్తున్నారు కుటుంబ యజమాని వివరాలు సేకరించి యాప్ లో నమోదు చేసుకున్నారు కొన్ని గ్రామాలలో సర్వర్ బిజీగా ఉండటంతో యజమాని వాలంటీర్ తంబు సరిగ్గా అప్లోడ్ కాకపోవడంతో ఒక్కొక్క వ్యక్తి వద్ద వివరాలు సేకరణ అప్లోడ్ కి అరగంట టైం పడుతుందని అన్నారు

# సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు



## 39రోజులుగా అంగనవాడిలా సమ్మె..:
## 39వ రోజు కుర్చీలాట తో నిరసన
## సమస్యలు తీరేంతవరకు సమ్మె
## కొనసాగిస్తాం

ఉదయగిరి జనవరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : 39 రోజులుగా అంగన్వాడీలు నిరవధిక సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం తగదని సిఐటియు నాయకులు హెచ్చరించారు. శుక్రవారం ఆయన సిడిపిఓ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు మద్దతు పలికారు. అలాగే శుక్రవారం నాడు పుచ్చలపల్లి సుందరయ్య భవనం నందు కుర్చీలాటతో నిరసన వ్యక్తం చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని అంగన్వాడీలు కోరుతుంటే రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందన్నారు. అంగన్వాడీల ఆగ్రహానికి గురికాకుండా మంచి నిర్ణయం తీసుకోవాలన్నారు. గతంలో ఇదే తరహాలో అంగన్వాడీలు దీక్షలు చేపడితే వారిని తొలగించిన పిమ్మట కోర్టు మొటికాయలు వేసిన సంగతి రాష్ట్ర ప్రభుత్వం గుర్తుంచుకోవాలన్నారు. అంగన్వాడీ చేస్తున్న సమ్మెకు తాము పూర్తిగా మద్దతు తెలుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో .సిఐటియు మండల నాయకులుకాకు వెంకటయ్య,కోడె రమణయ్య యూనియన్ నాయకురాలు ప్రమీల, ఉదయగిరి, అంగన్వాడి కార్యకర్తలు,ఆయాలు పాల్గొన్నారు.

# కృష్ణం పల్లి లోనూతన సచివాలయం, రైతు భరోసా కేంద్రం,

## ఎస్ ఆర్ విలేజ్ హెల్త్ క్లీనిక్ ప్రారంభోత్సవం



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి: నెల్లూరు జిల్లా, ఉదయగిరి మండలం, క్రిష్ణ%శీ%పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ%శీ%, రైతు భరోసా కేంద్రం, య్ ఎస్ ఆర్ విలేజ్ హెల్త్ క్లీనిక్ ప్రారంభించునున్న ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి మరియు మేకపాటి అభినవ రెడ్డి మరియు క్రిష్ణ%శీ%పల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలో జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రతిఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని జైప్రదం చైయవలసిందిగా కోరుకుంటున్నాము. అని రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి కృష్ణం పల్లి సర్పంచ్ అక్కిప్రమీల కోరారు

# ప్రతి మూడు నెలలకు షుగర్, బీపీ, కంటి పరీక్షలు చేయించుకోవాలి



**డ్రైవర్లకు ఆర్టీఓ ఆదినారాయణ సూచన**

**ఆదిశంకరలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు**

**డ్రైవర్లు, విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న ఆర్టీఓ.**

గూడూరు, వాస్తవ తెలంగాణ. గూడూరు : వాహనాలు నడిపే డ్రైవర్లు ప్రతి మూడు నెలలకోసారి తప్పనిసరిగా బీపీ, షుగర్, కంటి పరీక్షలు చేయించుకోవాలని గూడూరు రోడ్డు రవాణా శాఖ అధికారి జీ. ఆదినారాయణ సూచించారు. శుక్రవారం సాయంత్రం గూడూరు జాతీయ రహదారి సమీపంలో ఉన్న ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా ఐదవ రోజు శుక్రవారం బస్సు డ్రైవర్లు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలను పాటించాలన్నారు. బస్సులో ప్రయాణించే సమయంలో విద్యార్థులు కిటికీలలో తల, చేతులు పెట్టకూడదన్నారు. డ్రైవర్లు, విద్యార్థులు, కళాశాల సిబ్బంది తప్పనిసరిగా హెల్త్, అడ్రస్ కు సంబంధించిన కార్డులు వారి వద్దనే ఉంచుకోవాలన్నారు. ప్రతి బస్సులో ఫస్ట్ ఎయిడ్, కార్బన్ డైయాక్సైడ్ సిలిండర్ సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రతినెలా వాటి సామర్థ్యాన్ని పరీక్షించాలన్నారు. వాహనాలను అపరిమిత వేగంతో నడపకూడదన్నారు. తల్లిదండ్రులు ప్రతినెలా ఒకసారి కళాశాల యాజమాన్యంతో సమావేశమై విద్యార్థుల రక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాలు కండిషన్ లో ఉండేలా కళాశాల యాజమాన్యం, డ్రైవర్లు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆదిశంకర కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఏ. మోహన్, ప్రిన్సిపల్స్, ఆర్టీఓ కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గురుమూర్తి చొరవ...నెరవేరిన దశాబ్దాల కల!



తిరుపతి, వాస్తవ తెలంగాణ : తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి కృషితో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగుల దశాబ్దాల కల నెరవేరింది. తిరుపతికి సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ (%జ+ూ%) వెల్నెస్ సెంటర్ మంజూరైంది. ఈ సెంటర్ ఏర్పాటుకు భవనం ఎంపిక కోసం హైదరాబాద్ నుంచి సీజీహెచ్ఎస్ అడిషనల్ డైరెక్టర్ లక్ష్మయ్య, ఆయన బృందం అక్కడికి వెళ్లింది. తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తితో చర్చించిన అనంతరం ఆ బృందం నగరంలోని పలు ఆస్పత్రులు, కేంద్ర ప్రభుత్వ భవనాలను పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి 24 విభాగాల వర్కింగ్ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు ఆరోగ్య కేంద్రం లేదు. తిరుపతిలో ఏర్పాటు చేసేందుకు స్థానిక ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి కేంద్ర ప్రభుత్వంతో పలు దఫాలు చర్చించారు. సెంట్రల్ గవర్నమెంట్ రిటైర్డ్ అండ్ సర్వింగ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ కోఆర్డినేషన్ కన్వీనర్లు దామోదరం, రంగయ్య సహకారంతో హెల్త్ కేంద్రం ఏర్పాటు ఆవశ్యకతను కేంద్రానికి ఎంపీ వివరించారు. తిరుపతి పరిధిలో కేంద్ర ప్రభుత్వ పరిధిలో వివిధ శాఖలకు సంబంధించి 15 వేల మంది రెగ్యులర్, రిటైర్డ్ ఉద్యోగుల కుటుంబాలకు ప్రయోజనం కలిగించే విషయాన్ని కేంద్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో తిరుపతిలో సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ (సి జి హెచ్ ఎస్) వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర వైద్యారోగ్యశాఖ ముందుకొచ్చింది. ఈ కేంద్రాన్ని తిరుపతిలో ఏర్పాటు చేసే నిమిత్తం భవనాల పరిశీలనకు హైదరాబాద్ నుంచి సీజీహెచ్ఎస్ అడిషనల్ డైరెక్టర్ లక్ష్మయ్య, ఆయన బృందం అక్కడికి వెళ్లింది. నగరంలోని బీఎస్ఎన్ఎల్ భవనం, పద్మావతి ఆస్పత్రి, అలాగే రుయా, ఈఎస్ఐ ఆస్పత్రులను పరిశీలించారు. ఎక్కడ ఏర్పాటు చేయాలనే విషయమై ఉన్నతాధికారులు తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఈ హెల్త్ సెంటర్ ఏర్పాటుతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఆరోగ్య పరీక్షల కోసం బెంగళూరు, చెన్నై తదితర సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా పోతుంది. తిరుపతిలో సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ సి జి హెచ్ జి) వెల్నెస్ సెంటర్ ఏర్పాటుతో రాయలసీమ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు వైద్యం అందుబాటులోకి రానుంది.

# కవాతు నిర్వహించిన రాపిడ్ యాక్షన్ ఫోర్స్



పాలకుర్తి,జనవరి 19(వాస్తవ తెలంగాణ): పాలకుర్తి మండల కేంద్రంలోని గుడివాడ చౌరస్తా నుండి ప్రధాన రహదారులపై, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా శాంతి భద్రతలకు విగాతం కలగకుండా శాంతియుత వాతావరణం లో ఎన్నికలు జరుపుకోవాలని, ప్రజలు ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని, మండల కేంద్రంలో,రాపిడ్ యాక్షన్ ఫోర్స్,కవాతు నిర్వహించినట్లు, స్థానిక సీఐ డి.విశ్వేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఆఫీసర్లకు సిఐ విశ్వేశ్వర్ శాలవాతో సన్మానించి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శ్రీకాంత్, శ్రవణ్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎం ఎల్ పి ఐ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయండి



**-దొంతి రాజేష్ రాష్ట్ర కమిటీ సభ్యులు**


పాలకుర్తి జనవరి 19(వాస్తవ తెలంగాణ):కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు విసిగివేశారుతున్న ప్రజలు ప్రత్యామ్నాయం కోరుకుంటున్నారని ఆ ప్రత్యామ్నాయ రాజకీయాలకు ఎమ్మెల్యే పార్టీ ప్రజలను రాజకీయంగా చైతన్యవంతం చేయడం కోసం ఫిబ్రవరి నెలలో 10, 11 తేదీలలో రాష్ట్ర రాజధాని హైదరాబాదులో రాష్ట్ర మూడవ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు దొంతి రాజేష్ తెలిపారు శుక్రవారం చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసిన విగ్రహం వద్ద రాష్ట్ర మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు దేశంలో బిజెపి ప్రభుత్వం మనువాదం పేరుతో ప్రజల మధ్య జాతుల మధ్య వైరాన్ని సృష్టించి మణిపూర్ లాంటి ఘటనలను దేశమంతా వ్యాప్తి చేసేందుకు కుట్రలు చేస్తూ మళ్ళీ అధికారంలోకి రావాలని కుతూహలం పన్నుతుందని ప్రజలందరూ చైతన్యవంతులై మతోన్మాదం బిజెపి పాలనను దేశంలో రాకుండా అడ్డుకోగలిగితేనే రాబోయే మన తరాలు ప్రజాస్వామ్యతంగా స్వచ్ఛంగా జీవించే అవకాశాలు ఉంటాయని రాజేష్ అన్నారు హైదరాబాదు నగరంలో నిర్వహించే రాష్ట్ర మహాసభలకు దేశవ్యాప్తంగా ఉన్న కమ్యూనిస్టు మహా నాయకులు మహాసభలలో పాల్గొని భవిష్యత్తు కార్యక్రమాలను రూపొందించుకొని సమీక్షలు లోటుపాట్లను చేసుకొని ఉన్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మాన్యపు భుజేందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు సూదమల్ల భాస్కర్,ఎండి కాసిం,జిల్లా నాయకులు సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేవోజి కుటుంబానికి ఐఐటీ రామయ్య ఫౌండేషన్ చేయూత



పాలకుర్తి జనవరి 19(వాస్తవ తెలంగాణ):జనగామ జిల్లా పాలకుర్తి మండల శాతాపురం తండా లో ఇటీవల మరణించిన గుగులోతు దూలమ్మ (నవ తెలంగాణ రిపోర్టర్ దేవోజి మాతృమూర్తి) వారి కుటుంబాన్ని పరామర్శించి 3000 రూపాయలు 50కేజీల బియ్యాన్ని అందజేసిన చుక్క రామయ్య ఫౌండేషన్ అధ్యక్షులు మాచర్ల పుల్లయ్య అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అనుముల మహేందర్ , లింగంపల్లి నరసయ్య ,బెల్లి దేవేందర్ ,కొండపర్తి విష్ణు ,లోనే శ్రీను ,తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంఈఓ రామాచారి



జనవరి 19 కూసుమంచి వాస్తవ తెలంగాణ :%ు=ఖీ% దినచర్య, కాలమానిని ఆవిష్కరణ:- తేది:19-01-2024 న తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ 2024 డైరీని , క్యాలెండర్ను కూసుమంచి మండల విద్యాధికారి అయిన శ్రీ బాణాల వెంకట రామాచారి గారు ఆవిష్కరించడమైనది. ఇట్టి కార్యక్రమంలో %ు=ఖీ% రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ధరావత్ రాములు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు గట్టిగుండ్ల దుర్గయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల రవి కిరణ్, జిల్లా బాధ్యులు %వీణ% ఇర్ఫాన్, %గ్లానూ% నేలపట్ల పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# కలెక్టర్ గౌతమ్ కి వినతి పత్రం అందించిన కొమ్మూరు నరేష్



జనవరి 19 కూసుమంచి వాస్తవ తెలంగాణ : ఈ రోజు నేలకొండపల్లి మండలంలో పర్యటించిన ఖమ్మం జిల్లా కలెక్టర్ గౌతమ్ గారి కీ వినతిపత్రం : కొమ్మూరి నరేష్ నేలకొండపల్లి మండలంలో అతి పురాతన మైన కాకతీయ కాలం నాటి ప్రసిద్ధి చెందిన భౌద స్తూపం లో జరిగే అసాంఘిక కార్యకలాపాలు చేసే వ్యక్తులు పై చర్యలు తీసుకోవాలని,దానికి ప్రభుత్వం నుంచే ప్రత్యేకం గా ఒక గార్డెన్ నీ నియమించాలి అని, అలాగే గతంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు భౌద స్తూపం లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు ఇప్పుడు దాని నిరుపయోగం ఉంచుతున్నారు దాని తక్షణమే ఏర్పాటు చేయాలి, వచ్చే పర్యాటకులు కీ సరైన , వాటర్, కొన్ని సౌకర్యాలు కల్పించాలని నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కొమ్మూరి నరేష్ కలెక్టర్ గారి కీ వినతిపత్రం అందజేశారు ..

# షష్టిపూర్తి కార్యక్రమంలో పాల్గొన్న తుంబురు దయాకర్ రెడ్డి



కూసుమంచి వాస్తవ తెలంగాణ జనవరి 19 :తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి వ్యక్తిగత సహాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి గారు కూసుమంచి మండల వర్తక సంఘం అధ్యక్షులు చౌడవరపు కృష్ణారావు - కృష్ణకుమారి గార్ల షష్టిపూర్తి మరియు చౌడవరపు కిరణ్ కుమార్(బాజీ) - రవళి ల కుమారుడు చి" విక్రాంత్ మొదటి పుట్టినరోజు సందర్భంగా కార్యక్రమంలో పాల్గొని ఆశీస్సులు అందించడం జరిగింది

# ఎస్టీ సెల్ చైర్మన్ రాథోడ్ వినోద్ కుమార్ కు ఘన సన్మానం..



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్, వాస్తవ తెలంగాణ ప్రతినిధి నూతనంగా కోహీర్ మండల ఎస్టీ సెల్ చైర్మన్ గా నియమితులైన రాథోడ్ వినోద్ కుమార్,కు జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు ఎండి. ముల్తాని, మరియు కాంగ్రెస్ నాయకులు పద్మారావు, మోజెష్, రాజు నాయక్,ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన వారికీ భవిష్యత్తు ఉంటుందినీ..అదేవిదంగా మండలంలో వున్నా అన్ని గిరిజన సమస్యలు పరిష్కారం కోసం తాను పని చేయాలనీ తెలిపారు. మున్ముందు మరిన్నో పదవులు పొందే విధంగా పార్టీ కోసం కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ షెడ్ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు



వాస్తవ తెలంగాణ న్యూస్/అల్వాల్, (జిహెచ్ఎంసీ):- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ నిర్మాణాలకు తావు లేకుండా ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన చట్టం టి.ఎస్.బి.పాస్.. జి.హెచ్.ఎం.సి. అల్వాల్ జోన్ లో అడుగడునా అక్రమ నిర్మాణాలే కనిపిస్తాయి.. ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకునేది ఒకటి నిర్మించేది మరొకటి టి.ఎస్.బి.పాస్ చట్టం లోని నియమ, నిబంధనలను కొందరు అక్రమ నిర్మాణదారులు కళ్ళకు గంతలు కట్టి ప్రభుత్వాన్ని చీటింగ్ చేస్తూ తమ కొంతమంది రాజకీయ నాయకుల అండదండలతో ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారు. 135 డివిజన్ యాదమ్మ నగర్ సర్వే నంబర్ 54 లో వెంకటాపురం డివిజన్ %అశీ% అక్రమ నిర్మాణాలకు అడ్డు, అదుపు లేకుండా పోయింది ఎక్కడ చూసిన అక్రమ నిర్మాణాలే మచ్చు బొల్లారం 133 డివిజన్ సెలెక్ట్ టాకీస్ నుండి కొంపల్లి ప్రధాన రహదారిలో కొందరు నిర్మాణదారులు ప్రభుత్వం నుండి ఏలాంటి అనుమతులు లేకుండా భారీ షేడ్ లను, నిర్మిస్తున్నారు. ఈ అక్రమ షేడ్ నిర్మాణాల గురించి టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలిసిన అటువైపు కన్నెత్తి చూడని వైనం..ఒక వేళ ఈలాంటి అక్రమ షేడ్ నిర్మాణాలపై మీడియాలో కథనాలు ప్రచురితం ఐతే అనంతరం నోటీసులు ఇవ్వటం ఇవ్వడం తప్ప మాకు ఎలాంటి సంబంధం లేదు అన్నట్టుగా పరిపాటిగా మారిపోయింది.. అధికారులు అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలుకుతున్నారంటే అందుకు కారణం అందుకున్న చీకటి ముడుపులెనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని పలువురు సామాజిక కార్యకర్తలు వా పోతున్నారు.. ప్రజలు కట్టిన పన్నులతో ప్రభుత్వ జీతం తీసుకుంటు అక్రమ నిర్మాణదారులకు కొండ అంత అండ,దండలు కల్పిస్తున్న తీరు సరియైన పద్ధతి కాదని పలువురు సామాజిక ప్రతిపక్ష నాయకులు కార్యకర్తలు టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రశ్నిస్తున్నారు..అక్రమ నిర్మాణాలను గుర్తించి వాటి వివరాలు సేకరించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి,నిబంధనలు అతిక్రమించిన అక్రమ నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా పనిచేయాల్సిన ఎస్.టి.ఎఫ్..టీం అక్రమ నిర్మాణాలను గుర్తించటంలో పూర్తిగా విఫలం అయ్యారని అధికారులను ప్రశ్నిస్తున్నారు.. మరి ఈ అక్రమ షేడ్ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు ఏ విధంగా స్పందిస్తారో చూద్దాం..

# నేడే నవనాథపురం ప్రెస్ క్లబ్ ఆర్మూర్ ఎన్నికలు

ఆర్మూర్ ప్రతినిధి, జనవరి 19,(వాస్తవ తెలంగాణ న్యూస్) :ఆర్మూర్ లోని నవనాథపురం ప్రెస్ క్లబ్ ఆర్మూర్ 2024 వార్షిక ఎన్నికలు నేడే ప్రెస్ భవన్ లో జరుగుతాయని ఎన్నికల అధికారులు సంజీవ్ పార్థెం, షికారి శ్రీనివాస్, చింతల విన్సెంట్ తెలిపారు.అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ, సంయుక్త కార్యదర్శి పదవులకు ఎన్నికలు 20 జనవరి 2024 అనగా శనివారం రోజున జరుగుతాయని, ఫలితాలు ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే తెలుపుతామని, ఎన్నికల అధికారులు సంజీవ్ పార్దెం, షికారి శ్రీనివాస్, విన్సెంట్ తెలిపారు.



# 22న రాష్ట్ర ప్రభుత్వం సెలవుగా ప్రకటించాలి

కరీంనగర్: రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 22వ తేదీన సెలవుదినంగా ప్రకటించాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ సూచించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ప్రజలు దేవుడి అక్షింతల కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని, రామ మందిర నిర్మాణ నిధి సేకరణలో తెలంగాణ అగ్రభాగాన ఉందన్నారు. అక్షింతల్లో రకాలు వుండవని, రేషన్ బియ్యం అని వక్రీకరించడం తగదని హితవుపలికారు. దైవ కార్యాన్ని రాజకీయం చేయడం తగదన్నారు. కాంగ్రెస్ వాళ్లు కోరితే బాసుమతి బియ్యం పంపుతామని బండి సంజయ్ అన్నారు.

## ప్రతి ఇంటికి అయోధ్య రామయ్య అక్షింతలు కార్యక్రమంలో పాల్గొన్న సోమారపు లావణ్య అరుణ్ కుమార్



వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:దైవ సంకల్పం వలన అయోధ్య లో రామాలయం మన కళ్ళ ముందే నిర్మాణం జరుగుతుంది. దేశం అంతా పండగ చేసుకోవాల్సిన విషయం కావున బాల రాముడి దగ్గర పూజ చేసిన అక్షింతలు దేశం లో ప్రతి ఇంటికి చెరవేయాలి అని శ్రీ రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారు సంకల్పించి దేశం అంతా ప్రతి ఇంటికి అక్షింతల వితరణ కార్యక్రమం చేపడుతున్నారు దానిలో భాగంగా ఈరోజు వెంకటేశ్వర స్వామి దేవాలయం గౌరవ అధ్యక్షులు సోమారపు లావణ్య అరుణ్ కుమార్ మరియు నరసింహారావు పవన్ అయ్య ఆధ్వర్యంలో ఈరోజు ఎఫ్సీఐ శివాలయం దేవాలయం నుండి ప్రారంభించి ఆర్ ఎఫ్ సి ఎల్ జి ఎం కి మరియు క్వార్టర్స్ లో ఎంప్లాయిస్ కి అయోధ్య అక్షింతలు ఇవ్వడం జరిగింది ఈకార్యక్రమంలో అజయ్, వెంకటి,శ్యామల, మహిళలు, కోలాటబృందం తదితరులు పాల్గొన్నారు.

## మృత్యువును తలపిస్తున్న విద్యుత్ తీగలు



-విద్యుత్ తీగలతో ఇబ్బందులు పడుతున్న గృహ నివాసితులు
-ఎప్పుడు ఇలాంటి ప్రమాదం జరుగుతుందోనని భయం
-కరెంట్ షాక్ తగిలి చావు అంచుల వరకు వెళ్లి బ్రతికిన ఇద్దరు చిన్నారులు
-పలుమార్లు విన్నవించిన పట్టించుకోని విద్యుత్ అధికారులు

నర్సాపూర్, వాస్తవ తెలంగాణ// కరెంట్ తీగలతో అనేక ఇబ్బందులు పడుతూ కాలం వెళ్లదీస్తు బ్రతుకుతున్నారు. ఎప్పుడు ఇలాంటి ప్రమాదం జరుగుతుందోనని ఆయా గృహ నివాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ మండల పరిధిలోని చిన్నచింతకుంట గ్రామంలో ఇండ్లపై నుండి విద్యుత్ తీగల లైన్ ఉ ఒడడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు.గతంలో పూరి గుడిసెలు, పెంకుటిండ్లు ఉండడంతో ప్రమాదం పొంచి ఉండేది కాదని అనుకున్నారు. ప్రస్తుతం ఆయా స్థలాలలో నూతన గృహాలు నిర్మించుకోవడంతో విద్యుత్ తీగలు ఇండ్లకు అతి ప్రమాదకరంగా మారాయి. ఈ విషయం గురించి ఆయా గృహ నివాసితులు విద్యుత్ అధికారులకు పలుమార్లు విన్నవించిన, వినతి పత్రాలు అందజేసిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ బాధిత ఇండ్ల కుటుంబ సభ్యులు వాపోతున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కమ్మరి భానుదై చారి, పోతారం మనీ గౌడ్ ఇద్దరు చిన్నారులు ఇంటి పైకి వెళ్లి పతంగులు ఎగురవేస్తున్న సమయంలో పక్కనే ఉన్న విద్యుత్ తీగలు తగిలి కింద పడిపోయారు.వెంటనే హాస్పిటల్ కు తరలించి మెరుగైన వైద్యం చేయించడంతో చావు అంచుల వరకు వెళ్లి అదృష్టవశాత్తు బ్రతికి బయటపడ్డారు. ఇలాంటి సంఘటనలు మునుముందు ఇంకా జరిగే అవకాశాలు ఉన్నందున ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి విద్యుత్ తీగలను తొలగించి ఆదుకోవాలని బాధ్యత కుటుంబ సభ్యులు కోరుతున్నారు

## సింగరేణి ఎన్నికలపై ఏఐటీయుసి సమీక్షా సమావేశం



వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయుసి గెలుపుపై శుక్రవారం గోదావరిఖని భాస్కరరావు భవన్ లో జరిగిన యూనియన్ కేంద్ర కార్యవర్గ సమావేశంలో సమీక్షించారు యూనియన్ అధ్యక్షులు వి.సీతారామయ్య మాట్లాడుతూ కొత్తగూడెం,ఇల్లందు,మణుగూరు తదితర ప్రాంతాల్లో కాంగ్రెస్ మంత్రులు,ఎమ్మెల్యేలు ఐఎన్టీయుసి గెలుపుకోసం డబ్బులు,మధ్యం,విలువైన కానుకలు పంచి ఏఐటీయుసిని ఓడించాలని ఎంతో ప్రయత్నించారని, ఐనప్పటికీ కార్మికులు నమ్మకంతో ఏఐటీయుసిని గెలిపించారని అన్నారు.ఆయా ఏరియాల నాయకులు కార్మికుల నమ్మకాన్ని వమ్ముచేయకుండ పనిచేయాలని అన్నారు. యూనియన్ లోకి పాతనాయకులు తగ్గి కమిటీల్లో కొత్తవారికి అవకాశం కల్పిస్తూ వారిని ప్రోత్సహించాలని అన్నారు ప్రధాన కార్యదర్శి కె.రాజకుమార్ ఆయా బ్రాంచీల నిర్మాణపరమైన విషయాలపై మాట్లాడారు. అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య,కేంద్ర నాయకులు సారయ్య,ఎల్.ప్రకాశ్,వెంకటస్వామి,వీరభద్రయ్య,వై.వి.రావు,మడ్డి ఎల్లయ్య,ముసుకె సమ్మయ్యలతోపాటు 11 ఏరియాల బ్రాంచి కార్యదర్శులు,తదితరులు అన్ని ప్రాంతాల నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.

## ఆర్ ఎఫ్ సి ఎల్ కాంటాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు చట్టబద్ధహక్కులకై పోరాడుదాం




రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,ఆర్ ఎఫ్ సి ఎల్ బ్రాంచ్ కమిటీ సమావేశం శుక్రవారం రోజున గోదావరిఖని ఐఎఫ్టియు కార్యాలయంలో రాంకీ అధ్యక్షతన జరిగింది యొక్క సమావేశంలో యూనియన్ అధ్యక్షులు కామ్రేడ్ కృష్ణ పాల్గొని మాట్లాడుతూ రామగుండం ఎరువుల కర్మాగారం ఆర్ ఎఫ్ సి ఎల్ కంపెనీలో గత మూడు సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వ జీవో ప్రకారం వేతనాలు మరియు ఇతర చట్టబద్ధ హక్కులు ఏ ఒక్కటి కూడా అమలు కావడం లేదని ఈ విషయంలో ఆర్ఎస్ఎల్ యాజమాన్యాన్ని కలిసిన ఫలితం లేకుండా పోయిందని అన్నారు.గత సంవత్సరం జూలై నెలలో 20 రోజులపాటు జరిగిన సమ్మె సందర్భంగా జరిగిన వేతన ఒప్పందాన్ని కూడా కాంట్రాక్టర్ అమలు చేయడం లేదని అన్నారు.ప్రిన్సిపల్ ఎంప్లాయ్ గా ఉన్నటువంటి ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం కాంట్రాక్ట్ కు వత్తాసు పలుకుతూ కార్మికుల సమస్యల్ని పట్టించుకోవడం లేదన్నారు అలాగే ఆర్ ఎఫ్ సి ఎల్ కంపెనీలో కార్మికులు వేతనాల కోసం ఇతర చట్టబద్ధహక్కుల కోసం అక్కడున్న అధికారులను కాంట్రాక్టర్లను అడుగుతే మిమ్మల్ని ఉద్యోగాల నుంచి తొలగిస్తామని మీ గేటు పాసులు నిలిపివేస్తామని బెదిరిస్తున్నారు.ఆర్ ఎక్స్ సి ఎల్లో పనిచేస్తున్న బ్యాగ్స్ స్త్రీ కార్మికులకు కనీస వేతనాలు,చట్టబద్ధ హక్కులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత లేబర్ అధికారులకు, ఆర్ఎస్ఎల్ అధికారులకు పెద్దపెల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం (ఇఫ్టు ) ఆధ్వర్యంలో వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని లేబర్ అధికారులు ఆర్ఎక్స్ఎల్ యాజమాన్యం స్పందించకుంటే ఆందోళన కార్యక్రమాలు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఇఫ్టు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, ఆర్ ఎఫ్ సి ఎల్.ఐ ఎఫ్ టి యు బ్రాంచి నాయకులు ఐత శ్రావణ్, తిప్పని రామ్ కి, పయ్యావుల శ్రీకాంత్, మద్రి శ్రావణ్, శివకుమార్, బైరీ రాకేష్, ఆకుల రమేష్, నల్గొండ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని ఉమెన్ మరియు శతాబ్ది ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ బీపీ టెస్టు అనంతరం నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం




వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని ఉమెన్ మరియు శతాబ్ది ఆధ్వర్యంలో కంకణాల శ్రీదేవి ముకుందరెడ్డి అల్లుడు కొణత%శీ% హార్దిప్ రెడ్డి జన్మదిన సందర్భంగా గోదావరిఖనిలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిన శుక్రవారం ఉదయం ఏడు గంటలకు స్థానిక గంగానగర్ లో ఉచిత డయాబెటిక్ మరియు బీపీ టెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరి ఖని ఉమెన్, అధ్యక్షులు లయన్ బాలసాని పద్మా గౌడ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ రకాల సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు అదేవిధంగా లయన్స్ క్లబ్ ఆఫ్ శతాబ్ది అధ్యక్షుడు , లయన్స్ క్లబ్ ఆఫ్ ఉమెన్ కోశాధికారి లయన్ కంకణాల శ్రీదేవి ముకుంద రెడ్డి అల్లుడు కొణతా%శీ% హార్దిప్ రెడ్డి జన్మదిన సందర్భంగా మధ్యాహ్నం బస్టాండ్ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోదావరిఖని వివిధ సెంటర్లలో ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో. లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరి ఖని ఉమెన్ అధ్యక్షులు లయన్ బాలసాని పద్మా గౌడ్, ప్రధాన కార్యదర్శి లయన్ ఏలేశ్వరం శ్రీలత, కోశాధికారి లయన్ కంకణాల శ్రీదేవి, కర్కా పద్మజా, మందల రమాదేవి, లయన్ మూల విజయ రెడ్డి, లయన్ తూముల రమాదేవి లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని శతాబ్ది అధ్యక్షుడు లయన్ కంకణాల ముకుంద రెడ్డి, ప్రధాన కార్యదర్శి లయన్ బాలసాని స్వామి గౌడ్, కోశాధికారి లయన్ శ్రీనివాస్ రావు, పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ తూముల రాజేశ్వర్ రావు, లయన్ కాసర్ల సురేందర్ రెడ్డి, చిర్రా సంజీవ్ రెడ్డి, రాజేష్ లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

## కల్తీ కల్లు ను నియంత్రించలేని ఎక్సైజ్ సీఐని వెంటనే సస్పెండ్ చేయాలి ఏఐవైఎఫ్ నాయకుల నిరసన కార్యక్రమం




వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కల్తీ కల్లును అరికట్టలేని ఎక్సైజ్ సి.ఐ ని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ప్లకార్డులతో స్థానిక చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య హాజరై మాట్లాడుతూ " నీరా మరియు కల్లు అమ్మడానికి సొసైటీల అనుమతులు పొంది ఆర్థిక దురాశతో నిషేధిత డైజోఫామ్, ఆల్ఫాజొలం మరియు క్లోరోఫామ్ వంటి మత్తు పదార్థాలను కలిపి అమాయక ప్రాణాలను బలికుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 30 రోజులలో ముగ్గురు ప్రాణాలు ఈ కల్తీ కల్లుకు బలయ్యాయని అన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో రెండు సొసైటీ ఆధ్వర్యంలో దాదాపు 12-13 కల్లు డిపోలు నడుస్తున్నాయని దురాశకు పోయి కల్తీ కళ్ళును ఈ డిపోలు అమ్మడం జరుగుతుందని వీళ్ళు ఇచ్చే మామూళ్లకు ఆశపడి ఎక్సైజ్ శాఖ అధికారులు కల్తీకల్లు పై ఎలాంటి నియంత్రణ చేయకుండా పరోక్షంగా అమాయకుల ప్రాణాలు పోవడానికి కారణం అవుతున్నారని ఆరోపించారు.గత ఆరు ఏడు సంవత్సరాలుగా ఇక్కడే ఎక్సైజ్ సిఐ గా పాతుకపోయినా ఖని ఎక్సైజ్ సిఐ ని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఖని లో అనేక అవినీతి ఆరోపణలు వచ్చినప్పటికీ ఎక్సైజ్ సిఐ పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఇక్కడ ఉన్న సిఐని సస్పెండ్ చేసి ఇక మీదట కల్తీకల్లు అమ్మకుండా నియంత్రించి అమాయక ప్రజల ప్రాణాలను కాపాడాలని ఉన్నత అధికారులను కోరుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు సాదుల శివ, ఆసాల నవీన్ తో పాటు రేణుకుంట్ల ప్రీతం, రాణవేణి సుధీర్ కుమార్, డబ్బెట గోపికృష్ణ, భూసారపు రాజు , ఎలకపల్లి సురేష్ , వినయ్, కరీం, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న 2 తిప్పర్ లు సీజ్



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మనోహరాబాద్ మండల%శీ% లో రాత్రి పగలు అనే తేడా లేకుండా విచ్చలవిడిగా అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు మనోహరాబాద్ ఎస్సై కరుణాకర్ తెలిపారు, మనోహరాబాద్ మండలం కుచరం, శివారు ప్రాంతంలో శుక్రవారం రోజున అర్ధరాత్రి అక్రమంగా మట్టిని తరలిస్తున్నరనే సమాచారంతో ఎస్సై తన సిబ్బందితో కలిసి అక్రమంగా తరలిస్తున్న రెండు మట్టి టిప్పర్లను సీజ్ చేసినట్లు తెలిపారు, ఈ సందర్భంగా ఎస్సై కరుణాకర్ మాట్లాడుతూ కుచార%శీ% , కొండాపూర్, ఇండస్ట్రీ ఏరియా కావడంతో మట్టి వ్యాపారులు విచ్చలవిడిగా అక్రమ మట్టి రవాణా తో మూడు పువ్వులు ఆరు కాయలు అన్నట్టుగా వ్యాపారాలు చేస్తూ కోట్లు గడిస్తూ, ప్రభుత్వానికి గండి కొడుతున్నారు, భూగర్భ జలాలను రాబోయే తరాలకు లేకుండా పోయే అవకాశం ఉందని తెలిపారు,చెరువులు కుంటలు వ్యవసాయ కులాల నుండి మట్టిని ఎలాంటి అనుమతి లేకుండా మట్టిని తరలిస్తే మట్టి రవాణా చేస్తున్న వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని ఎస్సై తెలిపారు.

## అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి సాధ్యం.. శంకర్పల్లి ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ : అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా ఉంటెనే అభివృద్ధి సాధ్యమని శంకర్పల్లి ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శంకర్పల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సందర్భంగా సర్పంచుల పదవీకాలం ఈనెల 31వ తేదీతో ముగుస్తున్నందున సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. తాను రాజకీయాలకు కొత్తవాడినని, మొదటిసారిగా తాను ఎంపీటీసీగా ఎన్నికై మండల అధ్యక్ష పదవి స్వీకరించాలని , మండలంలో పనిచేసిన అధికారులంతా అభివృద్ధి విషయంలో బాగా సహకరించాలని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా ఉంటూ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందే విధంగా కృషి చేయడంలో అధికారుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు అధికారంలో ఉ ందని ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం టిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయినప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ చేవెళ్లలో మాత్రం టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే గెలుపొందాడని దానికి తోడు శంకర్పల్లి మండలంలో అధికంగా టిఆర్ఎస్ పార్టీకే ఓట్లు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. సర్పంచులకు ఇది ఆఖరి సమావేశమని ఈనెల 31వ తేదీతో వారి పదవీకాలం ముగుస్తున్నందున ప్రభుత్వం తీసుకునే నిర్ణయం పై ముందుకు సాగడం జరుగుతుందని తెలిపారు. ఇక్కడ పనిచేసిన అధికారులు ఎంతో మంచివారని సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధుల మైన తమకు ఎంతో సహకరించాలని అభివృద్ధి విషయంలో వారు చేసిన కృషి అమోఘమని పేర్కొన్నారు. ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు సమస్యలపై ఫిర్యాదు చేశారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి లక్ష్మారెడ్డి గూ డా ఇరుకుంట తండా పాఠశాలలు తిరిగి పున ప్రారంభించడం జరుగుతుందని ఎంఈఓ సయ్యద్ అక్బర్ తెలిపారు. రేషన్ కార్డులు ఎప్పుడు ఇస్తారని సమావేశంలో సర్పంచులు ఎంపీటీసీలు ప్రశ్నించారు. మోకిల గ్రామ కార్యదర్శిని జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేసి ఎనిమిది రోజులు గడుస్తున్న ఇన్చార్జి గ్రామ కార్యదర్శిని ఎందుకు నియమించలేదని, గ్రామ కార్యదర్శి సస్పెండ్ అయిన విషయం సర్పంచ్ కు ఎంపీపీ కి సమాచారం ఇవ్వకపోవడం పై ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకంలో పనులు చేసిన కూలీలకు డబ్బులు ఎందుకు ఇవ్వడం లేదని సర్పంచ్ నరసింహారెడ్డి ప్రశ్నించారు. ఇంద్రారెడ్డి నగర్ లో ఐదు సంవత్సరాలు గడుస్తున్న మిషన్ భగీరథ నీరు సరఫరా కాకపోవడం పట్ల సర్పంచ్ రవీందర్ గౌడ్ మిషన్ భగీరథ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మాసాని కూడా గ్రామంలో కూడా మిషన్ భగీరథ నీరు సరఫరా కాకపోవడంతో బోర్ల ద్వారా నీటిని సరఫరా చేయడంతో వేలాది రూపాయల విద్యుత్ బిల్లులు వస్తున్నాయని బిల్లులు ఎలా చెల్లించాలని గ్రామ సర్పంచ్ కొత్తపల్లి రాములు ప్రశ్నించారు. పొద్దుటూరు గ్రామంలో కుళ్లిపోయిన కోడిగుడ్లు పిల్లలకు పంపిణీ చేయడం ఏంటని సర్పంచ్ నరసింహారెడ్డి ప్రశ్నించారు. గాజులగూడ గ్రామంలో కాలం తీరిన పౌడర్ను అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు పంపిణీ చేయడంపై కో ఆప్షన్ నెంబర్ నయీమ్ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గోవిందమ్మ గోపాల్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ మారేపల్లి పాపారావు ఎంపీడీవో వెంకయ్య గౌడ్ తహసిల్దార్ సురేందర్, ఇన్చార్జి ఎంఈఓ సయ్యద్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించాలి

**ఆర్ జి 1 ఏరియా జీఎం శ్రీ చింతల శ్రీనివాస్**



వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రామగుండం ఏరియా-1 ఆధ్వర్యంలో జియం కార్యలయం లొ పెద్ద ఎత్తున జెండా ఆవిష్కరణ కార్యక్రమం మరియు జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో పలు సాంస్కృతిక కార్యాక్రమాలు మరియు ఉత్తమ ఉ ద్యోగుల సన్మాన కార్యక్రమాలు నిర్వహించుట కోసం చేపట్ట వలసిన ఏర్పాట్ల గురించి ఆర్.జి 1 ఏరియా జీఎం శ్రీ చింతల శ్రీనివాస్ అన్ని డిపార్ట్ మెంట్ల ఉన్నత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎజియం పర్సనల్ సిహెచ్ లక్ష్మి నారాయణ ఏరియ ఇంజనీర్ రామ్ మూర్తి డిజియం సివిల్ నాగేశ్వర్ రావు ఫైనాన్స్ డిజియం ధనలక్ష్మి బాయి సీనియర్ పిఓలు బంగారు సారంగపాణి శ్రావణ కుమార్ అధికారులు వీరారెడ్డి వసంత్ కుమార్ జితెందర్ సింగ్ అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

Publisher,Owner by:**CHINTHALA RAMAKRISHNA,H**.No.9-17/2A Mandal,: **GUMMADIDLA** Dist:SANGAREDDY,T.Štate 502313.
Editor:**CHINTHALA RAMAKRISHNA**,Printer :**MALLIKARJUNANAGAR**.D.No.465/1Mandal,:**GUMMADIDLA** Dist: SANGAREDDY, TS,.**RNI NO:TELTEL/2022/81794.**Phone :8499902850